# 0202 (New)

**A**

Total No. of Questions—16

Total No. of Printed Pages—4 **Regd. No.**

**Part II**

# TELUGU, Paper - II

**(Second Language)**

***Time : 3 Hours]*** ***[Max. Marks : 100***

సూచన: (1) ప్రశ్న పత్రం ప్రకారం వరుసక్రమంలో సమాధానాలు రాయాలి.

(2) ఒక్క మార్కు ప్రశ్నల జవాబులను కేటాయించిన ప్రశ్న క్రింద వరుసక్రమంలో రాయాలి.

**I.** క్రింది పద్యాలలో ఒక పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యాలను రాయండి. 1×8=8

(1) డక్కెను రాజ్యమంచునకటా! యిటుదమ్ముని భాగమీకనీ
వెక్కటి మ్రింగఁజూచెదది యెట్లగుఁగున్? విను, మీనులోలతన్
గ్రక్కున నామిషంబు చవిగాలము మ్రింగిన చాడ్పునూవెయి
ట్లుక్కివుఁడైన నీకొడుకు నుల్లమ నున్నటు లాడఁగూడునే?

(2) హాలికుఁడంచు నిన్ను బరిహాసము గొందఱుసేయ "సత్కవుల్
హాలికులైననేమి గహనాంతరసీమలఁ గంద మూలకౌ
ద్దాలికులైననేమి" యని దార్ఢ్యముతో దుతఁ బల్కినట్టినీ
శీలమునెన్నఁగాఁదరమె శిష్టజనాధిప పోతనాధిపా

**II.** క్రింది వానిలో ఒకప్రశ్నకు **20** పంక్తులలో సమాధానం రాయండి. 1×6=6

(1) బెజ్జ మహాదేవి పరమశివుణ్ని కుమారునిగా భావించి పెంచిన విధానాన్ని పరిశీలించండి.

(2) రవ్వల పతాక కవితా సారాంశాన్ని తెలపండి.

**III.** క్రింది వానిలో ఒకప్రశ్నకు **20** పంక్తులలో సమాధానం రాయండి. 1×6=6

(1) భాష-చరిత్ర-సంస్కృతికి వున్న సంబంధాన్ని వివరించండి.

(2) "తెలంగాణ భాష అర్థవంతమైన భాష" చర్చించండి.

**IV.** క్రింది వానిలో రెండు ప్రశ్నలకు **15** పంక్తులలో సమాధానం రాయండి. 2×4=8

(1) అగ్గిరావు పాత్రను పరిచయం చేయండి

(2) రామయ్య వ్యక్తిత్వాన్ని వివరించండి.

(3) స్వాతంత్ర్యవాహిని నాటికలోని పాత్రల స్వభావాన్ని రాయండి.

(4) చంద్రం పాత్రను వివరించండి.



P.T.O.

www.eenadupratibha.net

**V.** క్రింది వానిలో **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. 2×3=6

(1) వానికింతయేల వగవదధిప

(2) జలములు వీపునఁజఱచు నంతంత

(3) సూర్యుడునుదయించె నంబరమున

(4) కులాలన్ని మంచివే మనిషి మంచివాడైతే

**VI.** క్రింది వానిలో **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. 2×3=6

(1) కర్చుకాకుండా కార్యమవుతుందా ఎక్కణ్ణయినా.

(2) యాబైరూపాయలిస్తే ధరావతు చేస్తానన్నడట.

(3) వీడు కుఱ్ఱవాడందామా? పెద్దవాడందామా?

(4) మా ఊరు వైకుంఠం కంటే గొప్పది.

**VII.** క్రింది వానిలో **రెండింటికి** సంగ్రహ సమాధానాలు రాయండి. 2×2=4

(1) బతుకు విషయంలో విదురుడు చెప్పిన నీతులు ఏవి?

(2) బెజ్జ మహాదేవి లింగమూర్తికి ఎలా ఉగ్గులు పెట్టింది?

(3) హరిజనుల దీన స్థితిని వివరించండి.

(4) రైతును జూచి భూదేవి ఎందుకు పులకిస్తుంది?

**VIII.** క్రింది వానిలో **రెండింటికి** సంగ్రహ సమాధానాలు రాయండి. 2×2=4

(1) రామస్వామి చేసిన సంఘసంస్కరణ ఎట్టిది?

(2) మానవత అంటే ఏమిటి?

(3) బీనాదాస్ గురించి తెలుపండి.

(4) వృక్షముల విశిష్టతలను రచయిత ఏమని తెలిపాడు?

**IX.** క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. 6×1=6

(1) చేటుకాలం దాపురించినపుడు మనస్సు ఎలా వుంటుంది?

(2) తిక్కన ఎవరి ఆస్థాన కవి?

(3) ఉదకము అనగా నేమి?

(4) శాంతపద్యం ఎవరిది?

(5) రామాగౌడు తల్లితండ్రులెవరు?

(6) శ్రీనివాసాచార్య జన్మస్థలం ఏది?

(7) ఆరుద్రపురుగు కవిత ఏ గ్రంథం నుండి స్వీకరించారు?

(8) 'తొక్కుడు బండ' కావ్యం ఎవరిది?



www.eenadupratibha.net

**X.** క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. 6×1=6

(1) భాష ఏ సంస్కృతికి వచోరూపం?

(2) 'వాగ్భూషణమ్ భూషణమ్' ఎవరి రచన?

(3) రామస్వామి ఆధ్యాత్మిక గురువు ఎవరు?

(4) మగ్దూం మొహియుద్దీన్ ఎవరు?

(5) 'జయశ్రీ' పత్రికను స్థాపించినది ఎవరు?

(6) నలిమెల భాస్కర్ జన్మస్థలం ఏది?

(7) 'భారత ప్లేటో' అని ఎవరినంటారు?

(8) జాతీయ విద్యాదినోత్సవం ఏ రోజున జరుపుకుంటున్నాం?

**XI.** క్రింది వానిలో ఒకదానికి **లక్షణాలు తెలిపి, ఉదాహరణతో సమన్వయించండి.** 1×6=6

(1) చంపకమాల.

(2) తేటగీతి.

(3) మత్తేభము.

**XII.** క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. 6×1=6

(1) ఉత్పలమాలలోని గణాలు ఎన్ని?

(2) శార్దూల పద్యంలో యతి స్థానం ఏది?

(3) కందపద్యంలోని మాత్రగణాలు ఎన్ని?

(4) ప్రాసనియమము అనగా నేమి?

(5) పాదము చివర తప్పనిసరిగా గురువుంటుంది. అది ఏ పద్యం?

(6) యతి అనగా నేమి?

(7) సూర్యగణాలు ఎన్ని?

(8) నల ఏ గణం?

**XIII.** క్రింది వానిలో ఒక దానికి లక్షణాలు తెలిపి ఉదాహరణతో సమన్వయించండి. 1×6=6

(1) అతిశయోక్తి.

(2) లాటానుప్రాస.

(3) రూపకము.

**XIV.** క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. 6×1=6

(1) వృత్త్యానుప్రాసకు ఉదాహరణ తెలుపండి.



www.eenadupratibha.net

(2) ఉపమేయం అంటే ఏమిటి?

(3) 'పాపసంహారుడు' హరుడు అనే ఈ పాదంలోని అలంకారం ఏది?

(4) ఉపమావాచకాలు ఏవి?

(5) యమకము ఉదాహరణ రాయండి.

(6) ఉత్ప్రేక్ష అనగా నేమి?

(7) అర్థాలంకారం అనగా నేమి?

(8) లాటానుప్రాసకు ఉదాహరణ తెలుపండి.

**XV.** ఈ క్రింది విషయాన్ని 1/3 వంతు సంక్షిప్తీకరించండి. 1×6=6

ప్రకృతి శక్తుల స్వాధీనం చేసుకుని సర్వమానవాళికి సౌఖ్యం చేకూర్చాలన్న మహాత్వాకాంక్షతో శాస్త్రజ్ఞులు వైజ్ఞానికాన్వేషణకూ, సాంకేతిక శాస్త్రాభివృద్ధికి మానవుడు పూనుకున్నప్పుడు మానవుని జీవితం సుఖంకరమైనది. రసవంతమైనది. దారిద్ర్యాన్ని దుఃఖాన్ని రూపుమాపాలని, వాటి మూలాన్ని తెలుసుకోవాలని మేధావులు తపశ్చర్యకు పూనుకున్నప్పుడు నూత్న ఆర్థిక రాజకీయ సిద్ధాంతాలు మానవాళికి మార్గదర్శక సూత్రాలై వరిఢవిల్లినవి. మానవుని సౌందర్య దర్శనాకాంక్ష అతన్ని గుహల నుంచి మహాలులోనికి లాగి తెచ్చినట్లే, అతనిలోని స్వరం సంగీతమైంది. అతని అనుకరణ సామర్థ్యం నృత్యమైంది. అభినయమైంది. చిత్రలేఖనమైంది. సృష్టినే తన ప్రమాణాలకు అనుగుణంగా సంస్కరించాలనుకున్నాడు మానవుడు.

**XVI.** (అ) క్రింది పేర్కొన్న పదాల ఆధారంగా చేసుకుని విద్యార్థి ప్రిన్సిపాల్‌తో సంభాషణను రాయండి. 1×5=5

(ఎన్.సి.సిలో ప్రవేశం-కవాతు- ఆత్మవిశ్వాసం-ధన్యవాదాలు)

(ఆ) క్రింది ప్రశ్నలకు **ఒక వాక్యంలో** సమాధానాలు రాయండి. 5×1=5

(1) ఎప్పుడు అన్నది ఏ భాషాభాగం?

(2) సర్వనామానికి ఒక ఉదాహరణ రాయండి.

(3) 'వాల్మీకి రామాయణం రచించాడు' వాక్యంలో క్రియ ఏమిటి?

(4) విశేషణం అంటే ఏమిటి?

(5) అవ్యయానికి ఒక ఉదాహరణ రాయండి.

www.eenadupratibha.net